RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 55 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 ఆదివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీలో పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్



హస్తినాపురం మే 17 (నగర నిజం)ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ కాలనీ అధ్యక్షుడు గౌనీ చంద్రమోహన్ రెడ్డి కమిషనర్, స్థానిక కార్పొరేటర్ ను కాలనీకి ఆహ్వానించి వారికి కాలనీ మొత్తం పర్యటించి కాలనీ సమస్యలు తెలియజేశారు. అగ్రికల్చర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కమిషన్ గారితో మాట్లాడుతూ మా కాలనీలో రోడ్ల నిర్మాణము, పార్కుల డెవలప్మెంట్, కమ్యూనిటీ హాల్, ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలని కమిషనర్ గారిని కోరడమైనది. కాలనీ వారు అడిగిన డెవలప్మెంట్ గురించి కమిషనర్ మాట్లాడుతూ నీ కాలనీలో మీరు అడిగిన రోడ్ల నిర్మాణము, పార్కులు,, ఓపెన్ జిమ్ములు డెవలప్మెంట్ చేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేంది శశిధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అగ్రికల్చర్ కాలనీ అధ్యక్షుడు గౌను చంద్రమోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుబ్బారావు, ట్రెజరర్ ఆకుల జితేందర్ రెడ్డి, కాలనీ ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, అడ్వైజర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ నందనవనం లో పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్,కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్,



హస్తినాపురం మే 17 (నగర నిజం)నందనవనం కాలనీలో స్మశాన వాటిక, బస్తీ దవాఖాన సందర్శించి తదుపరి అక్కడి కాలనీల ప్రజలతో వారు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కి గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ పరిధిలోని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్థానిక కార్పొరేటర్ సుజా నాయక్ తో కలసి ప్రజల సమస్యలు తెలుసుకున్నాము.కాలనీ సమస్యలను త్వరగ తిన పూర్తి చేసి కాలనీ ప్రజలకు అభివృద్ధి చేయాలని జోనల్ కమిషనర్ గారిని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.జిహెచ్ఎంసి పరిధిలోని వివిధ డివిజన్లో నిధుల కొరత లేదని సిబ్బంది కొరత ఉందని వెంటనే సిబ్బందిని విధుల్లోకి తీసుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేంది శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ప్రదేశ్ శిక్షా వర్గ పత సంచలనం కార్యక్రమం





బడంగ్పేట్ మే 17 (నగర నిజం)..రాష్ట్ర సేవికా సమితి మహిళల ఆధ్వర్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిశుమందిర్ పాఠశాల లో తెలంగాణ ప్రాంత ప్రదేశ్ శిక్షా వర్గ పత సంచలనం కార్యక్రమం నిర్వహించారు. బడంగ్పేట్ వీధుల వెంట మహిళలు కవాతు చేసుకుంటూ డప్పు వాయిస్తూ తిరుగుతుంటే వారికి దారి పొడవునా ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమాజంలోని వ్యక్తులలో దేశభక్తిని సేవాభావాన్ని సామరస్యతను స్వాభిమానమును నిర్మాణం చేస్తూ భారతదేశము యొక్క పూర్వ వైభవ స్థితి సాధన లక్ష్యంగా పనిచేస్తున్నది. భారతదేశాన్ని జగద్గురు స్థానంలో నిలపడానికై కృషి చేస్తున్నటువంటి సంస్థ రాష్ట్ర సేవిక సమితి సంస్థని ఆ ప్రతినిధులు ప్రజలకు తెలియజేశారు.

## ' రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి '

- రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం
- రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మార్చి 17 ( నగరనిజం ): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రైతు సంక్షేమమే రైతు సేవా సహకార సంఘం యొక్క ప్రధాన ధ్యేయమని అన్నారు. శనివారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం యొక్క పాలకవర్గ సమావేశం సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 11 మందిని నూతన సభ్యులుగా చేర్చుకున్నారు. 9 మంది రైతులకు రూ.1 కోటి 25 లక్షల రూపాయలు అప్పులు మంజూరు చేశారు. 2024 -25 ఆర్థిక సంవత్సరం, త్రైమాసిక జమ ఖర్చులు లెక్కలు ఆమోదించారు. సంఘం 2025 - 26 ఆర్థిక సంవత్సరం అనంతరం సంఘ సభ్యుల సంక్షేమం కొరకు ఇతర అభివృధి కార్యక్రమాలు చేయుటకు ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతు సేవా సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమమే సంఘం యొక్క ప్రధాన ధ్యేయమని అన్నారు. సహకార సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. రైతుల ఆర్థికాభృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రైతులను ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు సహకార సంఘాలు కృషి చేస్తాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుందని పేర్కొన్నారు. సమావేశంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సంఘం డైరెక్టర్లు కొండ్రు స్వప్న శ్రీనివాస్, జక్క కృష్ణారెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, సామ సత్యనారాయణ రెడ్డి, సీఈవో వై.రాందాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఇబ్రహీంపట్నం, మే 17 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన పంది అజయ్ కు రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన రూ.23 వేల రూపాయల చెక్కును శనివారం లబ్ధిదారునికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని చెప్పారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆనంతరం లబ్ధిదారుడు పంది అజయ్ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు అన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, మే 17 ( నగరనిజం ) : ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉంటానని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వేదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గిరమోని సుగుణమ్మ కూతురు వివాహానికి ఆయన రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదరికంలో పుట్టిన ఆడబిడ్డల వివాహాలకు తమ వంతుగా అండగా నిలుస్తానని తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతోనే తమకు తోచిన సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రతి నిరుపేద కుటుంబానికి తమ అండదండలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం సుగుణమ్మ కుటుంబ సభ్యులు వేదిరే హనుమంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావాలి బుగ్గరాములు, కావాలి శ్రీనివాస్, మాధగోని జంగయ్య గౌడ్, బీజేపీ నాయకులు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందిన వ్యవసాయ సంకల్ప్ అభియాన్ ప్రారంభం






హైదరాబాద్ మే 17 ( నగరనిజం ) : అభివృద్ధి చెందిన వ్యవసాయ సంకల్ప్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా పెద్ద స్థాయిలో మిషన్ ప్రారంభమైంది. మే 29న ప్రారంభమై జూన్ 12 వరకు ఈ కార్యక్రమం 700కి పైగా జిల్లాల్లో ఒకేసారి కొనసాగనుంది. కేంద్ర వ్యవసాయ శాఖ, ఐసిఎఆర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచారంపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సెంట్రల్ డ్రైల్యాండ్ వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఈ అభియాన్‌లో శాస్త్రవేత్తలు, అధికారులు, స్థానిక వ్యవసాయ కార్మికులతో బృందాలు ఏర్పడి గ్రామాలకు వెళ్లి రైతులతో నేరుగా మిళమవుతారని, శాస్త్రీయ సమాచారం, సలహాలు అందజేస్తారని చెప్పారు. "ప్రయోగశాల నుంచి భూమికి" అనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యేయాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లేందుకు ఇది కీలక మిషన్‌గా కొనియాడారు.ఈ చొరవ ద్వారా "ఒక దేశం, ఒక వ్యవసాయం, ఒక బృందం" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన సమీక్షా సమావేశంలో 731 కృషి విజ్ఞాన కేంద్రాలు, 100కు పైగా ఐసిఎఆర్ సంస్థలు, కేంద్ర వ్యవసాయశాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ కార్యదర్శి దేవేష్ చతుర్వేది, ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ మంగి లాల్ జాట్ హాజరయ్యారు.తెలంగాణలో కూడా ఈ ప్రచారాన్ని అత్యంత ఉత్సాహంగా చేపట్టనున్నారు. సీఆర్ఐడీఏకి చెందిన 25 మందికి పైగా శాస్త్రవేత్తలు జిల్లాల్లోని రైతులను కలిసి వారి స్థాయిలో సమస్యలు తెలుసుకుని మార్గనిర్దేశం చేయనున్నారు. ఈ ప్రచారంలో కొత్త రకాలు, ఆధునిక పద్ధతులు, సహజ వ్యవసాయంపై అవగాహన కల్పించడం, సాయిల్ హెల్త్ కార్డ్ ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకం ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేయనున్నారు.డ్రోన్ సాంకేతికత వినియోగం, ఐసిటి ఆధారిత పరిజ్ఞానం, డైరెక్ట్ సీడింగ్ ఆఫ్ రైస్ (%ఞూ=%), పంట వైవిధ్యీకరణ, యాంత్రీకరణ వంటి అంశాలపై కూడా ప్రచారం సాగుతుంది. ఈ బృందాల్లో అధికారులు, ప్రగతిశీల రైతులు, వ్యవసాయ సంస్థలు, మహిళా సంఘాలు, తెగులు నిఘా అధికారులు పాల్గొంటారు."ఇది ఏ సాధారణ ప్రచారం కాదు. ఇది రైతులకు ప్రత్యక్ష లాభం కలిగించే వినూత్న కార్యక్రమం. ఖరీఫ్ సీజన్ తర్వాతే దీని పాజిటివ్ ఫలితాలు కనిపిస్తాయి," అని కేంద్ర మంత్రి చౌహాన్ స్పష్టం చేశారు. రైతులు సంపన్నులవ్వాలంటే శాస్త్రీయంగా వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల సమిష్టి కృషితో అభివృద్ధి చెందిన వ్యవసాయం లక్ష్యంగా ఈ అభియాన్ విజయవంతం చేయాలన్నారు.

# నేలకొండపల్లి మండలం పైనంపల్లి టోల్గేట్ వద్ద కార్మికులకు వైద్య పరీక్షలు



- ఉచితంగా మందులు పంపిణీ

ఖమ్మం: మే 17, ( నగర నిజం ప్రతినిధి):స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పైనంపల్లి టోల్గేట్ వద్ద హైవే నిర్మాణ కార్మికులకు హైపర్ టెన్షన్ డయాబెటిక్ సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగినది. శనివారంమొత్తం 30 మందికి పరీక్ష చేయగా అందులో ఒకరికి కొత్తగా హైపర్ టెన్షన్ ఉన్నట్టుగా గుర్తించడం జరిగింది. అనంతరం మందులు ఇచ్చి తదుపరి 15 రోజులకు ఫాలో పరీక్ష నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లికి రావలసిందిగా సూచించడం జరిగినది తరువాత డాక్టర్ శ్రవణ్ కుమార్ కార్మికులను ఉద్దేశించి హైపర్ టెన్షన్ యొక్క తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలగజేయడం జరిగినది రక్తపోటు అనేది నిశ్శబ్ద వ్యాధి ఎటువంటి లక్షణాలు లేకుండానే మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తుంది ఏటా బాధితుల సంఖ్య పెరుగుతావుందని ప్రజలలో అవగాహన పెంపొందించడం, విధిగా పరీక్షలు చేయించుకోవడం సాధారణ చర్యలు చేపట్టడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారని తెలియజేశారు. అధిక రక్తపోటు వలన గుండె సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని సాధారణంగా ఎప్పుడు బి పి 120 / 80 ఎమ్ ఎమ్ హెచ్ జి ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కనీసం గంటసేపైనా శారీరక శ్రమ చేయాలని, మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలని ఆహారపు అలవాట్లు లను మార్చుకోవాలి తక్కువ తినాలి ఎక్కువ కష్టపడాలని సూచించారు , అధికంగా ఉప్పు తీసుకోవడం మానుకోవాలి , ధూమపానం, మత్తు పానీయాలు అలవాట్లు ఉన్నట్లయితే మానుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమన జీవనశైలిలో మార్పు తీసుకున్నట్లయితే హైపర్టెన్షన్ నుండి పూర్తిగా నివారించుకోవచ్చని డాక్టర్ శ్రావణ్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ హెచ్ ఈ ఓ చంద్రశేఖర్ రావు సిస్టర్ నాగమణి ఆశా కార్యకర్తలు పారామెడికల్ సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.

# బానోత్.రంజిత్ నాయక్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 17, ( నగర నిజం ప్రతినిధి ):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని సత్యనారాయణపురం నందు ఇటీవల రోడ్ ప్రమాదం లో కాలు ఫ్రాక్చర్ అయిన బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బానోత్ రంజిత్ నాయక్ ను తన స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మారెమ్మ తల్లి దేవాలయ కమిటీ డైరెక్టర్ బానోత్.భాస్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ కెనాల్ ద్వారా గోపన్‌పల్లి గ్రామానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

- గోపన్ పల్లి గ్రామంలో 395 మంది రైతులకు 2కోట్ల 89 లక్షల రుణమాఫీ
- గత సీజన్ లో 1 కోటి 18లక్షల బోనాస్ ను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది
- 10ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చెరువులకు నీరు తీసుకురాకపోవడం సిగ్గుచేటు-ఎమ్మెల్యే జీయంఆర్





మే 17,(నగరనిజం ప్రతినిధి) : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద పలు గ్రామాల రైతులకు జీనుగ విత్తనాలు,స్పింక్లర్స్ పంపిణీ చేసి,గ్రామంలో సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శనివారం రోజు నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్తులు గోపాన్ పల్లి గ్రామం మీదుగా కెనాల్ ద్వారా కోయిల్ సాగర్ నీళ్లు పోతున్న గోపాన్ పల్లి గ్రామ చెరువులకు చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో,ఎమ్మెల్యే జీయంఆర్ స్పందించి గత పదేళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గోపాన్ పల్లి గ్రామ చెరువుకు నీళ్లు తీసుకురాక పోవడం సిగ్గుచేటని,గత పదేళ్లు బిఆర్ఎస్ నాయకులు గోపాన్ పల్లి గ్రామానికి చేసిందేమి లేదన్నారు.గ్రామస్తుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గ్రామ చెరువులకు నీళ్లు తీసుకువస్తానని తెలియజేసి,అదేవిధంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.ముఖ్యంగా ఒక్క గోపన్ పల్లి గ్రామంలోనే 395 మంది రైతులకు 2 కోట్ల 89 లక్షల రుణమాఫీ చేశామని,గత సీజన్ లో బోనస్ కింద రైతులకు ఒక కోటి 18 లక్షల రూపాయలు వారి అకౌంట్లో వేశామని తెలిపారు,ఈ సీజన్ లో గోపన్ పల్లి ఇప్పటికే 35700 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం తో పాటు ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో రైతుల అకౌంట్స్ లో డబ్బులు వేశామని, త్వరలో బోనస్ డబ్బులు వేస్తామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎగ్గొట్టిందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,సురేందర్ రెడ్డి,రాంబాబు,జ్ఞానేశ్వర్,పకిరన్న బుచ్చన్న మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# -జూన్ చివరి వారంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్- దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్

- వార్డు మెంబర్ నుంచి జెడ్పీ చైర్మన్ వరకు అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుంది
- దేవరకద్ర లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



మే 17,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశం శనివారం రోజు జరిగింది.ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల గురించి అధికారులతో సమీక్ష సమావేశం ఇటీవలే నిర్వహించారని అన్నారు.కావున స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో వస్తుందని తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. వార్డు నెంబర్ నుండి జెడ్పీ చైర్మన్ వరకు అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలబోతుందని అన్నారు.పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

# తాసిల్దార్ జన్మదిన వేడుకలు నిర్వహించిన సిబ్బంది, మండల నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 నగరనిజం :వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జయరాం జన్మదినాన్ని కార్యాలయం సిబ్బంది, నాయకులు ఘనంగా నిర్వహించారు. నవాబుపేట్ ఎమ్మార్వో కు నవాబుపేట్ మండల టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు రవీందర్ మండల నాయకులు శివరాజ్ జాన్ మరియు జిల్లా పాత్రికేయుడు నర్సింగ్ రావు తాసిల్దార్ జయరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. తహసిల్దార్ ఇటీవలే సంగారెడ్డి డిస్ట్రిక్ట్ బదిలీ కావడం జరిగింది. నవపేట్ మండల టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు, రవీందర్ మాట్లాడుతూ తహసిల్దార్ సేవలు మరువలేనివి అన్నారు. తహసిల్దార్ చేసిన సేవలు ఎప్పటికీ మండల ప్రజలు ఇప్పటికీ మర్చిపోరని కొనియాడారు. అదేవిధంగా మండల నాయకులు శివరాజు, జాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మీరు మా నవాబుపేట మండలం నుండి బదిలీపై వెళ్లినందుకు మండల ప్రజలకు చాలా బాధగా ఉందని, మిమ్ములను మీరు చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు . జిల్లా పాత్రికేయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ మండలానికి ప్రతిరోజు సమస్యలపై వచ్చే ప్రజలకు మృదుస్వభావంగా సమాధానమిస్తూ ఎల్లవేళలా కృషి చేస్తున్న జయరాం ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిబ్బంది అధికారులు శ్రీరాములు రవీందర్ మండల నాయకులు శివరాజ్, జాన్, జిల్లా ప్రాత్రికేయులు నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి టూ అంతప్ప గూడ గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సుకి రోడ్డు గండం

- గుంతలతో,రెండువైపులా పొదలతో బస్సు వెళ్ళలేని పరిస్థితి.
- రోడ్డు బాగు చేస్తే బస్సు పంపిస్తాము అన్న ఆర్టీసీ అధికారులు.
- మరమ్మత్తులు వెంటనే చేయాలన్న మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య.





శంకర్‌పల్లి మే 17(నగర నిజం)శంకర్ పల్లి మండలంలోని పర్వేద, సంకేపల్లి,అంతప్ప గూడెం మీదుగా తంగడిపల్లికి వెళ్లే రోడ్డు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇరుకైన ఈ మార్గంలో బస్సులు నడపాలి అంటే బస్సు డ్రైవర్లు భయపడుతున్నారు. ఈ గ్రామ ప్రజలకు ఆర్టీసీ ప్రయాణం మూడు రోజుల ముచ్చటగానే తయారయ్యింది. పోరాడి తెప్పించుకున్న బస్సు రోడ్డు బాగోలేదు అని ఆపివేయడం జరిగింది.బస్సును పంపిస్తాము కానీ రోడ్డు బాగు చేయించుకోండి అని ఆర్టీసీ అధికారులు చెబుతున్న ఈ గ్రామాలలో ఉన్న నాయకులు గాని అధికారులు గానీ పట్టించుకోకపోవడం ఈ గ్రామ ప్రజల దురదృష్టకరం. బస్సు అందుబాటులో లేక ఈ గ్రామ ప్రజల కష్టాలు వర్ణనాతీతం.చాలా సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు చెడిపోయి గుంతలుగా మారింది. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా పోదలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనం కనిపించకుండా తయారయ్యింది.దారికి ఇరువైపులా దట్టంగా పెరిగిపోయిన ముళ్ళ పొదలు, చెట్ల కొమ్మలు గీసు కుపోవడంతోబస్సు బాడీ కి గీతలు పడుతున్నాయి అని గీతలు పడడంతో ఈ విషయాన్ని డ్రైవర్ కండక్టర్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బస్సును ఆపి వేయించారు. అంతే కాకుండా రోడ్డు ఇరుకుగా ఉండడంతో వాహనాలకు సైడ్ ఇవ్వలేని పరిస్థితిలో బస్సు స్తంభించిపోవాల్సి వస్తోంది. ముఖ్యంగా బస్సు ఎదురుగా బైక్, కారు వచ్చినా ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితులు ఎదురవుతున్నాయి.ఈ రోడ్డు మార్గాన్ని ఆధారం చేసుకొని దాదాపు పది గ్రామాల ప్రజలు తన రోజువారీ అవసరాలకు ప్రయాణిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు పంటల కోసం మార్కెటికి, మహిళలు వైద్య సేవల కోసం ఈ మార్గం పైనే ఆధారపడుతున్నారు. ఇంత ముఖ్యమైన రోడ్డు ఈ స్థితిలోఉండడం బాధాకరమని వివిధ గ్రామాల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య మాట్లాడుతూ, "ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు బస్సు వచ్చిందని ఆనందించాం. కానీ రోడ్డు బాగాలేక బస్సులు నిలిపివేయడం చాలా బాధాకరం అని, ఇన్ని సంవత్సరాలుగా డిప్పోల చుట్టూ తిరిగిన శ్రమ పృథా అయిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు మళ్లీ కాలినడకే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రహదారి కి ఇరువైపులా ఉన్నముళ్ళపొదలు, చెట్ల కొమ్మలు తొలగించి బస్సు వెళ్లడానికి అనుకూలంగా రోడ్డును మరమ్మతులు చేయాలి అని శంకర్ పల్లి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంటయ్య కోరారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ,పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు.జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహమ్మద్ తరిక్ యూసఫ్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



హైదరాబాద్ మే 17 (నగరనిజం న్యూస్ )ప్రముఖ వ్యాపార వేత్త మరియు మహమ్మద్ తరీక్ యూసఫ్ ఆధ్వర్యం లో చేవెళ్ల ఎంఎల్ఏ కాలే యాదయ్య జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియ చేశారు. జరగబోయే క్యాబినెట్ విస్తరణ లో యాదయ్య మంత్రి పదవి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు ఉన్న స్టార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ మరియు కన్స్ట్రక్షన్ బిల్డర్స్ మరియు డెవలపర్లు తో పాటు కాలే యాదయ్య కి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు

# అంత్యక్రియలకు వెస్సో సహాయం




తుని, (తూర్పు గోదావరి జిల్లా) మే 17 (నగరనిజం న్యూస్ ): వెములూరి వీరబాబు (45) తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి చెందిన కార్పెంటర్, ఇద్దరు పిల్లల తండ్రి. ఆయనకు రెండు కిడ్నీలలోనూ వైఫల్యం ఏర్పడింది. మొదట విశాఖపట్నంలో చికిత్స తీసుకున్నారు. అతని కుటుంబం చేతిలో ఉన్న డబ్బంతా ఖర్చు చేసిన తర్వాత, ఆయన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిరోజుల క్రితం ఆయన శివైక్యం చెందారు. అయన భార్య సత్యవతి, భర్త చికిత్స కోసం తమ వద్ద ఉన్న డబ్బంతా ఖర్చయిన నేపథ్యంలో, అంత్యక్రియలు పూర్తి చేసేందుకు సహాయం కావాలని స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాత తాళాబత్తుల శ్రీలక్ష్మి సహకారంతో సత్యవతి కి రూ.10,000/-లు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్య కార్యానికి ఆర్థిక సహాయం చేస్తోన్న గౌరవ దాత శ్రీమతి తాళాబత్తుల శ్రీలక్ష్మి గారికి వెస్సో ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలిపారు.

# మే 24 (శనివారం) హయత్‌నగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

• శ్రీ సాయి పాలి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ యశోద హాస్పిటల్ నేతృత్వంలో ఉచిత మెగా వైద్య శిబిరం




హయత్‌నగర్ / నగర నిజం: హయత్‌నగర్ డివిజన్‌లోని కుంట్లూరు రోడ్డులో ఉన్న చింత చెట్ల సమీపంలోని అంజమ్మ కాంప్లెక్స్‌లో శ్రీ సాయి పాలి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ మరియు యశోద హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24న శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లినిక్ నిర్వాహకులు గోరింట్ల పుల్లారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ఆశయమని, అందుకే సామాన్య ప్రజలకు మేలు కలగాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలు, బిపి, షుగర్, కీళ్లనొప్పులు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి కీలక వ్యాధులతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ వైద్యులచే పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు.ఇంకా షుగర్, ఈసీజీ, 2డి ఈకో, బీఎండీ వంటి అత్యవసర పరీక్షలను ఉచితంగా చేస్తారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరారు. చుట్టుపక్కల కాలనీల ప్రజలు, పరిసర ప్రాంత వాసులు పెద్దఎత్తున పాల్గొనాలని గోరింట్ల పుల్లారావు విజ్ఞప్తి చేశారు.

# పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్

• చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు

• ప్రైవేటు హాస్టల్ శేజమానులు ఇస్తున్న కాసులకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ అధికారులు

• అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ శూన్యం

• పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ హాస్టల్ యజమానులు

• బీసీ పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్టు / నగరనిజం : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలో పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రైవేటు హాస్టల్స్. బీసీ పీపుల్స్ ఫెడరేషన్ దృష్టికి రావడం జరిగింది.బీసీ పీపుల్స్ ఫెడరేషన్ పర్యవేక్షణలోమండల పరిధిలో ఉన్న హాస్టల్స్ ఎలాంటి పర్మిషన్ లేకుండా గత కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తున్నారని మండల పరిధిలో ఎమ్మార్వో కు ఎంపీఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది.హాస్టల్లు నిర్వహిస్తున్నటువంటి బిల్డింగ్ ఓనర్ హాస్టల్ నిర్వాహకులు ఇష్టానుసారంగా వారికి నచ్చిన రీతిలో పేద విద్యార్థుల దగ్గర ఐదు వేల నుండి పదివేల రూపాయలు హాస్టల్ ఫీజుల రూపంలో వసులు చేస్తా ఉన్నారు. కనీసం నిబంధనలు పాటించలేదు. గతంలో హాస్టల్‌లో ఒక నిరుపేద విద్యార్థి హాస్టల్ గదిలోనే సూసైడ్ చేసుకోవడం జరిగింది ఆ సూసైడ్ చేసుకున్నటువంటి విద్యార్థికి బిల్డింగ్ ఓనర్ గాని హాస్టల్ నిర్వహిస్తున్న నిర్వాకులు గాని వారిని అక్కడి ప్రజాప్రతితులు గాని ఆ విద్యార్థికి ఎలాంటి న్యాయం జరగలేదని తల్లిదండ్రులు వాపోయారు.వారి కుటుంబాన్ని ఆదుకున్న పాపాన పోలేదు.అధికారుల నిర్లక్ష్యం ఇటు ప్రజా ప్రతినిధులు కూడా అటువైపు చూడకపోవడము హాస్టల్ నిర్వాహకులు మేము ఎంత చెపితే అంత అనే విధంగా వ్యవహరిస్తా ఉన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్నటువంటి హాస్టల్లో పైన అధికారుల అలసత్వం అక్కడున్న అధికారులు హాస్టల్ యజమానులు ఇస్తున్నటువంటి కాసులకు కక్కుర్తి పడి అటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఇటు ప్రభుత్వాలకు గండి కొడుతున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఫైర్ సేఫ్టీ , బిల్డింగ్ పర్మిషన్,పోలీస్ పర్మిషన్, మండల అధికారినుండి , మున్సిపల్ అదికారుల నుండి విద్యుత్ అధికారుల నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతు బిల్డింగ్ పార్కింగ్ లేకుండా గత కొన్ని ఏళ్లుగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో దాదాపుగా 70 నుంచి 80 హాస్టల్స్ అధికారుల కళ్ళు గప్పి ఇటు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి హాస్టల్ యజమానులు నెలకు లక్షల్లో సంపాదిస్తున్నరు. జివిస్టి ,సిజివిస్టి కట్టకుధా ప్రభుత్వ ఖజానకు గండి కొడుతున్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి అధికారులు హాస్టల్లపైన దృష్టి సారించవలసిన అవసరం ఉన్నది

## చలో ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కం విగ్రహం నుంచి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగుతోంది

## తిరంగా ర్యాలీ - స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి-



బి.యన్ రెడ్డి నగర్ / నగరనిజం: భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' ఆ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ భాగ్యనగరానా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో దేశ సైనికుల గౌరవార్థమై.. తిరంగా యాత్ర డా. అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగుతోంది తిరంగా ర్యాలీ భద్రత బలగాలకు నైతిక స్థైర్యం ఇచ్చేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తా వద్ద నుంచి భారతీయ జనతా పార్టీ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు మరియు బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు గారు, డివిజన్ మాజీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి గారు నాయకులు శంకరయ్య గౌడ్, రఘురాం నేత, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మహేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, సుధీర్ ,కామేష్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్,నరసింహారెడ్డి,రమేష్, శ్రీనివాస్, భద్రారెడ్డి,మురళి, సురేష్ కుమార్, కళ్యాణ్, దుర్గాప్రసాద్, శశి మరియు కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులతో కలిసి తిరంగా ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది.

# తిరంగా ర్యాలీ 'ఆపరేషన్ సిందూర్'



నాగోల్ / నగరనిజం: భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' ఆవీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ భాగ్యనగరానా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చలో ట్యాంక్ బండ్ ప్రోగ్రాంకు నాగోల్ బిజెపి పార్టీ కార్యాలయం నుంచి బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ర్యాలీగా బయలుదేరడం జరిగింది.

# ఈ నెల 19 నుండి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు...

**దాదాపు 20 జిల్లాల బాలుర జట్లు పాల్గొంటారని వారికి గురుకుల పాఠశాలలో వసతి**



(మెదక్ బ్యూరో నగర నిజం):తూప్రాన్, మే 17 ఈ నెల 19 నుండి 21 వరకు స్థానిక తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల మైదానంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మెదక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణ గుప్త తెలిపారు.ఈ పోటీలలో తెలంగాణ నుండి దాదాపు 20 జిల్లాల బాలుర జట్లు పాల్గొంటారని వారికి గురుకుల పాఠశాలలో వసతి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యాం సుందర్ శర్మ, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, సంతోష్ కుమార్, చెంద నారాయణ, గ్రీత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజులు పాల్గొన్నారు.

## శంషాబాద్ నూతన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్‌ను అభినందించిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

• నూతన ఏసీపీని కలిసిన కొండా పరమేష్ గౌడ్, పెదిరిపాటి శేఖర్ గౌడ్, పెంటయ్య



రాజేంద్రనగర్, మే 17(నగరనిజం ప్రతినిధి) :రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ నూతన ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ కు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తో పాటు పలువురు నేతలు అభినందనలు తెలిపారు. శనివారం నాడు శంషాబాద్ లోని ఏసీపీ కార్యాలయంలో బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్, స్థానిక నేతలు పెదిరిపాటి శేఖర్ గౌడ్, పెంటయ్య తదితర నేతలు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా కొండా పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. శాంతి పద్ధతుల పరిరక్షణ నేరాల పరిరక్షణ కోసం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పరమేష్ గౌడ్ వెల్లడించారు.

# పిడుగుపాటుకు ఇద్దరు బాలురు మృతి

• శోక సంద్రంలో కుటుంబ సభ్యులు..

• మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో ఘటన.






మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, మే 17 మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లి లో శనివారం మధ్యాహ్న సమయంలో గాలిదుమారం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగు పాటుకు ప్రసాద్ 15, యశ్వంత్ 13 ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, మధ్యాహ్న సమయంలో తోటి పిల్లలతో కలిసి మామిడి చెట్టు కింద క్రికెటు ఆడుకుంటుండగా అకస్మాత్తుగా ఉరుములతో కూడిన వర్షం పడింది దీంతో పాటు భారీ శబ్దంతో మామిడి చెట్టు పైన పిడుగు పడింది దీంతో ఇద్దరు బాలురు మృతి చెందారు ఒక బాలుడిని అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఆస్పత్రి ప్రాంగణంలో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి వీరితో పాటు పడాలపల్లి వాసులు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటనను చూసి సోకసంద్రంలో మునిగిపోయారు. పూర్తి వివరాలు సేకరించి క్రమంలో పడాలపల్లి ఘటన స్థలాన్నికి పోలీసులు చేరుకున్నారు. బాలురాలను కోల్పోయిన కుటుంబీకులను మాజీ ఎఫ్ డి సి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరయం



• మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి

మహేశ్వరం మే 17 (నగరనిజం). :నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఆదివారం) చెట్ల కొమ్మలు తొలగిస్తున్న కారణంగా ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్లాస్టిక్ పార్క్ మంఖాల్ ఇండస్ట్రియల్ ఏరియా ఇమామ్ గూడా మహాబత్ నగర్ ప్రజేయ్ విల్లాస్ తదితర ప్రాంతాల్లోవిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ జన్మదిన వేడుకలు

• నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్





రాజేంద్రనగర్, మే 17(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. నరేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులతో పాటు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. శనివారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ జన్మదిన వేడుకలు కావడంతో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్ తదితర నేతలు ఆయన నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో నరేందర్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్ ఆకాంక్షించారు. అదేవిధంగా భవిష్యత్తులో నరేందర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు అభిమానులకు నరేందర్ కృతజ్ఞతలు చెప్పారు.

# దేవస్థానంలో సౌకర్యాలపై ఈఓ ఆరా

• నేరుగా భక్తులను అడిగి తెలుసుకున్న ఈఓ వెంకట్రావు

• వ్రతమండపంలో ఏసీ లు, భక్తులకు శేష వస్త్రాలు

• మరింత సమర్ధవంతమైన పాలన దిశగా ఈఓ నిర్ణయాలు





యాదగిరిగుట్ట మే 17 (నగరనిజం న్యూస్ ):: యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం శనివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా యాదగిరిగుట్ట దేవస్థానాన్ని తీర్చి దిద్దే క్రమంలో దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్. వెంకట్రావ్ ( ఐఏఎస్ ) ను యాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. నియమితులైన నాటి నుంచి ఆయన సమర్థ పాలన దిశగా కృషి చేస్తున్నారు. శనివారం ఆయన ఆలయంలో దర్శన క్యూ లైన్లను, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత మండపం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. శ్రీ స్వామి వారి ఊరేగింపు సేవలో భక్తులతో, క్యూ క్యూలైన్ల లోనీ భక్తులతో దర్శన వసతులు, దర్శనమునకు పట్టిన సమయము, సదుపాయాలు తదితర సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు .శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపము వద్ద భక్తుల సౌకర్యార్థము వెంటనే ఏసీలు ఏర్పాటు చేయాలని ,శ్రీ స్వామి వారి వ్రతములో పాల్గొన్న భక్తులకు ప్రస్తుతము ఇవ్వబడుచున్న సామాగ్రి, రవ్వ ప్రసాదముతో పాటుగా అదనముగా శ్రీ స్వామి వారి శేషవస్త్రం( శెల్లా, కనుము ) అందజేయాలని ఆదేశించారు.

# ఐనాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

- ఐనాపూర్ హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో




కొమరవెల్లి మండలం, మే ,17,(నగర నిజం): ఐనాపూర్ గ్రామంలో శనివారం రోజున హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో హెూమ కార్యక్రమం, కుంకుమ అభిషేకం,పాలభిషేకం, పూల అభిషేకం, గంధ అభిషేకం, చందనం స్వామివారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ స్వాములు మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో గ్రామంలోని భక్తులు మండల వారీగా దీక్షలు 41వ రోజు 21వ రోజు 11 వరోజులు దశలవారీగా స్వామి వారిని అనుగ్రహం పొందడానికి మాల ధారణ వేయడం జరుగుతుందని అన్నారు. స్వామి వారి కృప వలన గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలు సకాలంలో పండి సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారి యొక్క కృప గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి యొక్క తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామి వారి యొక్క అనుగ్రహం అందరికీ కలిగి ఉండాలని కోరుకున్నారు.

# ఆర్మీ సేవలు మరువలేనివి

- ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరా లని,,...
- అన్నదానం నిర్వహించిన రాజశేఖర్





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 17:జమ్మూకాశ్మీర్ పహాల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కాంట్రాక్టర్ బీదర్ రాజశేఖర్ శనివారంశ్రీ భావిగి భద్రేశ్వర దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం అందజేశారు. ఆర్మీ సేవలు మరువలేనివని ఆర్య సమాజ్, యువదల్, వీరశైవ సంఘం ప్రతినిదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తో పాటు భద్రన్న, గాజుల శాంత్ కుమార్, నిర్ని శేఖర్, శెట్టి భాస్కర్, లింగధల్లి రవికుమార్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు

- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ
- రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం
- రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు





మెదక్ బ్యూరో/నగర నిజం: శనివారం,సంగారెడ్డి జిల్లా.కొండాపూర్ మండల కేంద్రం లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ పై రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిధి గా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్, నారాయణ్ ఖెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , టీ జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు..భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు.ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు.పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే భూ పోరాటాల చరిత్ర అని,దున్నేవాడిదే భూమి అనే పదాన్ని చాలా సంవత్సరాలుగా వింటూనే ఉన్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన చట్టాన్ని తీసుకొచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు.ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.ఈ కార్యక్రమం లొ సంభందిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

# కొండపాక మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాసరెడ్డి



కొండపాక మండలం, మే,17,(నగర నిజం): ఈరోజు మండల కేంద్రంలోని దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, మరియు బందారం మరియు దర్గా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బట్ట పరశురాం మరియు అంకిరెడ్డిపల్లి గజ్వేల్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలోని వరిధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం

- మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారుల పై ...సీరియస్




వనపర్తి జిల్లా:నగర నిజం మే 18 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) జిల్లా కేంద్రంలోని శనివారం నాడు కల్యాణ లక్ష్మి గార్డెన్ లో వరి ధాన్యం కొనుగోలు సమీక్ష నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సంబంధిత అధికారులపై లారీల కాంటాక్ట రైస్ మిల్లర్ల ఓనర్లపై రైతులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులపై తగ్గిన జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం ఎందుకు వహించారని మండి పాడిన మంత్రజూపల్లి కృష్ణారావు గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను రావు ఉదయం లోగా దించుకొని లారీలను పంపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐ. కె.పి, నిర్వాహకులు, పి. ఏ.సి.ఎస్ నిర్వాహకులు, ఏ. ఈ ఒ లు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ గత సంవత్సరం రబీ సీజన్ లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అని అందుకు కారణం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం లారీలు పెట్టకపోవడమే అని అదే విధంగా మిల్లర్లు తరుగు పేరుతో వడ్లు దించుకోకపోవడమే అని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు సజావుగా జరిగి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొంతమంది మిల్లర్లు మాత్రమే తరుగు పేరుతో ధాన్యం త్వరగా దించుకోవడం లేదని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా గా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో రాజీవ్ యువ వికాసం పై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం , మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, మాదాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఒ ఉమాదేవి, హౌసింగ్ పి.డి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ఓ గుర్తింపు పురస్కారాన్ని అందుకున్న డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న



మహబూబ్నగర్ జిల్లా నగర నిజం మే 18 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వారి సమక్షంలో అత్యంత గౌరవప్రదమైన ఐ ఎస్ ఓ పురస్కారాన్ని అందుకున్నారుమహబూబ్ నగర్ డీసీసీబీ బ్యాంకు సి క్లాస్ నుంచి బి క్లాస్కు అప్ గ్రేడ్ అయిన సందర్భంగా ఈ అత్యున్నత పురస్కారం ప్రధానం చేశారని అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారుఈ సందర్భంగా ఆయన ఈ అత్యున్నత పురస్కారానికి కృషిచేసిన సి ఇ ఓ పురుషోత్తం కి, బ్యాంకు అధికారులకు సిబ్బందికి, పాలక మండలికి, పి ఎ సి ఎస్ అధ్యక్షులకు, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజా నాయకుడు మెకానిక్ శ్రీనన్న ఘనంగా జన్మదిన వేడుకలు

- పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనన్న అభిమానులు
- జన్మదిన రోజున రుద్రాన్ష్ కి గుండె ఆపరేషన్ కొరకు 10,000 రూ ఆర్థిక సాయం చేసిన మెకానిక్ శ్రీనున్న




వనపర్తి జిల్లా: నగర నిజం మే 18 సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌనికాడి యాదయ్య వనపర్తి పట్టణ నాయకుడు, సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని అయిన మెకానిక్ శ్రీను కి శనివారం నాడు అతని కార్యాలయం లో శాలువా ఘనంగా సన్మానించి ఫోటో ఫ్రేమ్ బహుమానంగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. గౌనికాడి యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మెకానిక్ శ్రీను సీనియర్ ఎన్టీఆర్ పై అభిమానంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే కాకా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కూడా వివిధ గ్రామాలలో, పట్టణాలలో సీనియర్ ఎన్టీఆర్ డ్యాన్స్ గ్రూపు వారు ఏర్పాటు చేసే వేదికలపై తను సొంత ఖర్చులు పెట్టుకుని సీనియర్ ఎన్టీఆర్ గెటప్ తో అలరించేవారు. అలాగే వనపర్తి పట్టణంలో తన సొంత ఖర్చులతో సీనియర్ ఎన్టీఆర్ జన్మదినం రోజున ఎన్నో సంవత్సరాలు వివిధ పట్టణాల నుంచి కళాకారులను పిలిపించి డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించి తను కూడా సీనియర్ ఎన్టీఆర్ గెటప్ తో పాత్ర పోషించి వనపర్తి పట్టణ ప్రజలకు ఎంతో వినోదం, ఆహ్లాదాంని ఇచ్చేవారు. అలాగే వనపర్తి పట్టణంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ కుల మత భేదం లేకుండా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ, వనపర్తి పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు వివిధ రకాల సేవలు చెస్తూ, వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నారు. మరి ముఖ్యంగా జమ్ములమ్మ గుడికి మున్సిపల్ కార్యాలయం పక్క నుంచి రోడ్డు కావాలని ప్రజల సహకారంతో దీక్ష చేసి,ప్రజా ప్రతినిధులను ఒప్పించి, మునిసిపల్ కార్యాలయం పక్క నుంచి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. కరోనా కష్టకాలంలో వనపర్తి పట్టణ 22 వార్డులోని ప్రజలకు నిత్యవసర సరుకులు పంచుతూ, వారికి ఆర్థిక సహాయలు చేస్తూ, 22 వ వార్డులో కరోనాతో మరణించిన వారికి ఎంతో ధైర్యంతో దగ్గరుండి వారి వారి సాంప్రదాయాల ప్రకారం దగ్గరుండి అంత్యక్రియలను చేయడం జరిగింది. జన్మదిన రోజున కూడా 22 వ వార్డుకి చెందిన భాను మరదలు కొడుకు రుద్రాన్ష్ కి గుండె ఆపరేషన్ కొరకు శ్రీనన్నను ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. జన్మదిన వేడుకల్లో ఆర్థిక సాయం లో పాల్గొన్న 22వ వాడు ప్రజలు ,నాయకులు, శ్రీనున్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు బాలురు మృతి...

- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు..

మెదక్ బ్యూరో/ నగర నిజం తూప్రాన్, మే 17 .

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లి లో శనివారం మధ్యాహ్నా సమయంలో గాలిదుమారం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగు పాటుకు ప్రసాద్ 15, యశ్వంత్ 13 ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, మధ్యాహ్నా సమయంలో తోటి పిల్లలతో కలిసి మామిడి చెట్టు కింద క్రికెటు ఆడుకుంటుండగా అకస్మాత్తుగా ఉరుములతో కూడిన వర్షం పడింది దీంతో పాటు భారీ శబ్దంతో మామిడి చెట్టు పైన పిడుగు పడింది దీంతో ఇద్దరు బాలురు మృతి చెందారు ఒక బాలుడిని అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఆస్పత్రి ప్రాంగణంలో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి వీరితో పాటు పడాలపల్లి వాసులు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటనను చూసి సోకసంద్రంలో మునిగిపోయారు. పూర్తి వివరాలు సేకరించి క్రమంలో పడాలపల్లి ఘటన స్థలాన్నికి పోలీసులు చేరుకున్నారు. బాలురాలను కోల్పోయిన కుటుంబీకులను మాజీ ఎఫ్ డి సి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

# కొత్తపేట్ హరిపురి కాలనీలోని రోడ్ నెంబర్-7లో రతన్ ఎంక్లేవ్‌లో అండర్ కన్స్ట్రక్షన్స్ లో ఫ్లాట్స్





కొత్తపేట్ / నగర నిజం : ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ శ్రీ శ్రీ భవాని కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్లు భాస్కర్, శ్రీధర్ రెడ్డి తమ నూతన ప్రాజెక్ట్ కొత్తపేట్ విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ నుండి 2 నిమిషాల కూత వేటులో అలాగే నాగోల్ మెట్రో స్టేషన్ నుండి 5 నిమిషాల కూత వేటులో అష్టలక్ష్మి టెంపుల్ నుండి అతి సమీపంలో హరిపురి కాలనీ రోడ్ నెంబర్ 7 లో రతన్ ఎంక్లేవ్ లో ఫ్లాట్స్ అండర్ కన్స్ట్రక్షన్స్ లో ఉన్నాయి. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ రతన్ ఎంక్లేవ్ లో మొత్తం ఐదు ఫ్లోర్ లతో 100% వాస్తు, క్లియర్ ల్యాండ్, జిహెచ్ఎంసి అప్రూవ్డ్ తో 3 బిహెచ్ కె 2 లగ్జరీ ఫ్లాట్స్ విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఫ్లోర్ కి రెండు ఫ్లాట్స్ చొప్పున 1675 ఎస్ఎఫ్ టి ఈస్ట్ ఫేసింగ్, వెస్ట్ ఫేసింగ్ లో మొత్తం ఐదు ఫ్లోర్లో 10 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అవన్నీ కూడా రీజనబుల్ ప్రైస్ లోనే విక్రయిస్తున్నట్లు అన్నారు. వచ్చే సంవత్సరం జనవరి వరకు పూర్తిగా నిర్మించి ఇస్తామని అన్నారు. నాణ్యత కలిగిన కాంక్రీట్ తో అపార్ట్మెంట్ ని నిర్మించడం జరుగుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో చుట్టుపక్కల పార్కులు, విస్తీర్ణం గల కార్ పార్కింగ్, లిఫ్ట్, 24 అవర్స్ వాటర్ ఫెసిలిటీ, 24/7 సీసీ కెమెరా పర్యవేక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మాల్స్, హాస్పిటల్స్, స్కూల్స్ అన్ని అపార్ట్మెంట్ నుండి 5 నిమిషాల సమీపంలోనే ఉంటాయని పేర్కొన్నారు. ఒకసారి ఇక్కడికి విచ్చేసి తమ ప్రాజెక్టు సందర్శించాల్సిందిగా కోరారు. ఫోన్ ద్వారా అయితే 9010674343, 9177439911 సంప్రదించగలరని కోరారు. కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కలను సాకారం చేసుకోండని అన్నారు.

# మీనాక్షి హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా నగర నిజం మే 18 పట్టణంలోని గంజి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్ ను శనివారం రోజున వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి సందర్శించారుఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వహకురాలు శ్రావ్యతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు
వనపర్తి జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి డయాబెటికల్ ఆసుపత్రిగా దీనిని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం..

## రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి




మెదక్ బ్యూరో/ నగర నిజం, మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు..భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు.ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ.. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు.ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు.గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని. ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

- ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.

భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు.గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు.మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ %శ్రీశీ% ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు..పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం... అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూభారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.మండలంలో 16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు.ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం.. అని అన్నారు.అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కొత్తూరు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ పెళ్లిరోజు వేడుకలు

- **మాదారం అనురాధ కృష్ణ గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,**






షాద్నగర్ ప్రతినిధి మే 17 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్ తన నివాసంలో జరిగిన 27వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తదితర నేతలు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ దంపతుల చేత కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరికీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, గూడూరు మాజీ ఉప సర్పంచ్ దయానంద్ గుప్తా, గూడూరు సిద్ధా గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేపర్ యాదయ్య గౌడ్, కొండారెడ్డి విష్ణుమూర్తి, మాదారం పరంధాములు గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీకృష్ణ చారి, లక్ష్మణ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, బైపాస్ చందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయ భవనాన్ని పున: ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

- **ఎస్పీ చొరవతో వినియోగంలోకి తెచ్చిన డీఎస్పీ కార్యాలయ భవనం**
- **తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా శాంతి భద్రతలపట్ల మంచి గుర్తింపు తేవాలని ఎస్పీకి సూచించిన ఎమ్మెల్యే**





వనపర్తి జిల్లా నగర నిజం మే 18 మే -17: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, చొరవతో తీసుకొని పూర్వ డీఎస్పీ శాశ్వత కార్యాలయ భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ సమన్వయంతో నిధుల మంజూరు చేయించి ఇవ్వగా డీఎస్పీ వెంకటేశ్వరరావు పనులు మొదలుపెట్టగా పనులు పూర్తి కావడానికి మరికొంత పైకం అవసరం కాక ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సేకరించి భవనాన్ని కావాల్సిన మరమ్మత్తులన్నీ పూర్తి చేయించి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పాత భవనాన్ని త్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన భవనాన్ని మరమ్మతులు పూర్తి చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని శనివారం రోజున వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి . జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఐఏఎస్ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గార్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి ఈరోజు పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. భవనం మరమత్తులు చేయించేందుకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో పోలీస్టేషన్ కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో మరమ్మత్తులు చేయించి నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు. డిఎస్పి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.డిఎస్పీ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని ఎమ్మెల్యే, కలెక్టర్ గార్లు శాలువాతో సన్మానించారు. డిఎస్పి కార్యాలయం అందుబాటులోకి తీసుకురావడానికి సర్వ చూపిన ఎస్పీ గారిని పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి తహసీల్దార్, రమేష్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జెలందర్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతిలో పాసయ్యింది... ప్రేమికుడి చేతిలో ఓడిపోయింది...

- **ఉరివేసుకొని మైనర్ బాలిక ఆత్మహత్య**
- **ప్రేమ పేరుతో మైనర్ బాలికను వంచించిన రవి**
- **ప్రేమ వ్యవహారమే కారణంగా తేల్చిన శంషాబాద్ పోలీసులు**
- **నిందితుడు తెలగమల్ల రవి అరెస్ట్, కేసు నమోదు**
- **శంషాబాద్ (మం) లోని పెద్దతూప్ర లో ఘటన**






రాజేంద్రనగర్, మే 17(నగరనిజం ప్రతినిధి): చదువుల బడిలో గెలిచింది... తోటి విద్యార్థులతో పోటీపడుతూ పదో తరగతిలో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యింది.... బట్ ప్రేమికుడి చేతిలో వంచనకు గురైన ఆ అభాగ్యురాలు జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడి తనువు చాలించింది. మరోవైపు బాలిక ఆత్మహత్యకు కారకుడైన ప్రేమికుడిని శంషాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామంలో చోటుచేసుకుంది. పెద్దతూప్ర గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటనకు సంబంధించి శంషాబాద్ రూరల్ పోలీసులతో పాటు బాధితుల కథనం ప్రకారం వివరాలు....పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. పెద్దతూప్ర గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలిక ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 474 మార్కులతో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది. అయితే అదే గ్రామానికి చెందిన తెలగమల్ల రవి (25) అనే యువకుడు ప్రేమ పేరుతో గత కొన్ని రోజులుగా బాలిక వెంటపడుతున్నాడు. ఈ క్రమంలో ప్రేమ పేరుతో బాలికను లొంగదీసుకున్న నిందితుడు రవి....ఇటీవల బాలికను తన వెంట తీసుకెళ్లాడు.దీంతో బాలిక కుటుంబ సభ్యులు తమ కూతురు కనిపించడం లేదంటూ శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంకేముంది బాలిక మైనర్ కావడంతో భయాందోళనకు గురైన రవి..... ఆమెను పెద్దతూప్ర గ్రామంలో వదిలేసి జారుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్రేమికుడి చేతిలో ప్రేమ వ్యవహారం తో జీవితంలో ఓడిపోయానని కలత చెందిన బాలిక..... తన ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు....బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శనివారం నాడు పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు నిందితుడు రవిని అదుపులోకి తీసుకొని పోక్సో మరియు కిడ్నాప్ నేరం కింద కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ పోలీసులు ప్రకటించారు.

## సంగారెడ్డి జిల్లా ఐబీ గెస్టు హౌస్‌కు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- **జిల్లా పర్యటనకు వచ్చిన రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**




సంగారెడ్డి జిల్లా. (నగర నిజం) సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .జిల్లా ఎస్పీ పారితోష పంకజ్, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మల జగ్గరెడ్డి,అదనపు కలెక్టర్లు చంద్ర శేఖర్, మాధురి, అధికారులు , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, సంగారెడ్డి ఆర్ డి ఒ రవీందర్ రెడ్డి, పి సి సి వర్కింగ్ జగ్గరెడ్డి, దామోదర్ రాజనర్సింహ ఎంపీ.సూయసెట్కర్ గ్రంథాలయ చైర్మన్ అంజయ్య ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేసిన

- **తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



కల్వకుర్తి : నగర నిజం మే 18 నియోజకవర్గం,మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరియు ఆర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఆ గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రాజావర్ధన్ రెడ్డి, వెంకటయ్య, బ్రహ్మం,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,జంగయ్య గుప్తా,వంశీ తదితరులు పాల్గొన్నారు..

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం




మేడ్చల్ మే 18( నగర నిజం)మేడ్చల్ మండలంలోని నూతనకల్, రాజ బొల్లారం, అత్వెల్లి, గోసాయిగూడ గ్రామాలలో రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు రైతుల వద్దకు వచ్చి పలు సూచనలు చేయడం జరిగింది. రైతులతో యాజమాన్య పద్ధతులు, ఎరువులు అధిక మోతాదులో వినియోగిస్తే కలిగే నష్టాలు, వరిలో నూతన, అధిక దిగుబడి, సాధించే రకాలు, పచ్చి రొట్టె ఎరువుల వాడకం, జీవన ఎరువులు విత్తనానికి పట్టించి విత్తనానికి సంబంధించిన ట్రీట్మెంట్ ను డెమో ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని అర్చన వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సుమిత, తేజస్విని, డాక్టర్లు వసంత, పరుశురాం, పుష్పవల్లి, సంతోషి, స్వర్ణలత, వరప్రసాద్, సౌమ్య, సాయి, మణికంఠ, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రేపటినుండి ఆరాంఘర్ ఫ్లైఓవర్ కింద నుండి రాకపోకలు బంద్

- 15 రోజుల పాటు ఆరాంఘర్ రైల్వే వంతెన కింద నుండి రాకపోకలు నిలిపివేత
- రైల్వే వంతెన కింద సీసీ రోడ్డు నిర్మాణం పనుల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల చర్యలు
- 15 రోజులపాటు ఓకేఆర్ కాటేదాన్ గుండా ట్రాఫిక్ మళ్లింపు - ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్





రాజేంద్రనగర్, మే 17(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ లోని రైల్వే వంతెన కింద నుండి 15 రోజులపాటు వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ప్రకటించారు. రైల్వే వంతెన కింద సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 15 రోజులపాటు కాటేదాన్ ఓకేఆర్ మీదుగా ట్రాఫిక్ ను మళ్లించడం జరుగుతుందని సీఐ రాజేందర్ గౌడ్ శనివారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరాంఘర్ చౌరస్తాలోని రైల్వే వంతెన కింద రోడ్డు అద్వాహన స్థితికి చేరడంతో అధికారులు చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో రైల్వే వంతెన కింద పెద్ద ఎత్తున వరద నీరు నిలిచిపోయి రోడ్డు కొట్టుకుపోతుండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో రైల్వే వంతెన కింద శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు మొదలవుతున్న కారణంగా మే 19వ తేదీ నుండి 15 రోజుల పాటు ఆరాంఘర్ రైల్వే వంతెన నుండి వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపారు.ఈ మేరకు 15 రోజులపాటు కాటేదాన్ ఓకేఆర్ మీదుగా ట్రాఫిక్ ను మళ్లించడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సీఐ రాజేందర్ గౌడ్ సూచించారు.

# అరిస్టాటిల్ పీజీ కళాశాలలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్.




మొయినాబాద్,మే 18(నగర నిజం)సుస్థిర అభివృద్ధి అంశాలపై విద్యార్థులు దృష్టి సాదించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీ రామ్ వెంకటేష్ పేర్కొన్నారు. శనివారము మున్సిపల్ పరిధిలోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగిసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పునాత ఉద్యమండాలి కార్యదర్శి శ్రీరామ వెంకటేష్ పాల్గొని సదస్సులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బిజినెస్ విద్యలో ఆది తీరాలని విద్యార్థులకు సూచించారు సుస్థిర వ్యవస్థలో ముందుకు సాగినప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందని కొనియాడారు ప్రపంచ నలుమూలల నుంచి వివిధ శాస్త్రవేత్తలు ప్రముఖులు నిపుణులు పాల్గొని సలాలు సూచనలు తెలపడంతో పాటు ఎంబీఏ విద్యపై అవగాహన కల్పించడం అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జాంగిర్ చెన్నప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ... అందాల పోటీలా... ?

- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- మహిళలను వ్యాపార సరుకుగా మారుస్తున్న ప్రభుత్వాలు
- అందాల పోటీలకు కోట్ల రూపాయల ?
- ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



ఇబ్రహీంపట్నం, మే 17 ( నగరనిజం ) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ.. అందాల పోటీలు నిర్వహించడం ఎంత వరకు సమంజసం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో అందాల పోటీల తారలు వస్తున్న సందర్భంగా శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు సామేల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, మహిళా సంఘం నాయకురాలు మస్కు అరుణా, తదితరులను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను గాలికొదిలేసి అందాల పోటీల భామలను రాష్ట్రమంతటా తిప్పటాన్ని విమర్శించారు. పెట్టుబడిదారుల లాభాల కోసం మహిళలను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. దేశంలో,రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించేది మర్చిపోయి, ఆర్థికంగా పరిస్థితి బాగోలేదని అంటూనే.. అందాల పోటీలకు మాత్రం కోట్ల రూపాయల నిధులను ఖర్చు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ మహిళలు అంటే వీరోచిత పోరాటానికి, త్యాగాలకు ప్రతీక అన్నారు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చును మహిళా రక్షణ కోసం, మహిళల అభ్యున్నతికి ఖర్చు కోసం ఖర్చు చేసివుంటే బాగుండేది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అనంతరం అరెస్టు చేసిన వారిని పోలీసులు విడిచిపెట్టారు.

# పదో తరగతి లో పాసయ్యింది... ప్రేమికుడి చేతిలో ఓడిపోయింది...

- ఉరివేసుకొని దివ్య అనే మైనర్ బాలిక ఆత్మహత్య
- ప్రేమ పేరుతో మైనర్ బాలికను వంచించిన రవి
- ప్రేమ వ్యవహారమే కారణంగా తేల్చిన శంషాబాద్ పోలీసులు
- నిందితుడు తెలగమల్ల రవి అరెస్ట్, కేసు నమోదు
- శంషాబాద్ (మం) లోని పెద్దతూప్ర లో ఘటన






రాజేంద్రనగర్, మే 17(నగరనిజం ప్రతినిధి):చదువుల బడిలో గెలిచింది... తోటి విద్యార్థులతో పోటీపడుతూ పదో తరగతిలో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యింది.... బట్ ప్రేమికుడి చేతిలో వంచనకు గురైన ఆ అభాగ్యురాలు జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడి తనువు చాలించింది. మరోవైపు బాలిక ఆత్మహత్యకు కారకుడైన ప్రేమికుడిని శంషాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామంలో చోటుచేసుకుంది. పెద్దతూప్ర గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటనకు సంబంధించి శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తో పాటు గ్రామస్తుల కథనం వివరాలు....పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. పెద్దతూప్ర గ్రామానికి చెందిన వెంబడి దివ్య అనే 16 ఏళ్ల మైనర్ బాలిక ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 474 మార్కులతో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది. అయితే అదే గ్రామానికి చెందిన తెలగమల్ల రవి (25) అనే యువకుడు ప్రేమ పేరుతో గత కొన్ని రోజులుగా దివ్య వెంటపడుతున్నాడు. ఈ క్రమంలో ప్రేమ పేరుతో బాలికను లొంగదీసుకున్న నిందితుడు రవి....ఇటీవల బాలికను తన వెంట తీసుకెళ్లాడు.దీంతో దివ్య కుటుంబ సభ్యులు తమ కూతురు కనిపించడం లేదంటూ శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంకేముంది దివ్య మైనర్ కావడంతో భయాందోళనకు గురైన రవి..... ఆమెను పెద్దతూప్ర గ్రామంలో వదిలేసి జారుకున్నాడు. ఈ నేపథ్యంలో ప్రేమికుడి చేతిలో మోసపోయానని కలత చెందిన బాలిక..... తన ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. దివ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు....బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శనివారం నాడు పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు నిందితుడు రవిని అదుపులోకి తీసుకొని పోక్సో మరియు కిడ్నాప్ నేరం కింద కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

# పూడూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్

- వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ తహసిల్దార్ : సునీల్ కుమార్



మేడ్చల్ మే 17(నగర నిజం)మేడ్చల్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసిల్దార్ జి సునీల్ కుమార్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మేడ్చల్ మండలంలో 282 రైతుల నుండి 1268.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.931.280 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు. రైతులకు సరిపడా గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్ లను ఏర్పాటు చేయవలసిందిగా వ్యవసాయ కేంద్ర అధికారిని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల సమాచారాన్ని వెదర్ ఫోర్ క్యాస్ట్ ఆప్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిల ద్వారా రైతులకు ముందస్తుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, త్రాగు నీటిని ఏర్పాటు చేయాలని, ధాన్యం కొన్న వెంటనే ఆన్లైన్లో రైతు వివరాలను నమోదు చేయవలసిందిగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.

